నమస్తే తెలంగాణ

ఆదిలాబాద్-నిర్మల్

5 | నిజామాబాద్, శనివారం 17 ఆగస్టు 2024 | ADILABAD NIRMAL




మాట్లాడుతున్న మాజీ మంత్రి జోగు రామన్న

# రైతులకు సీఎం రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలి

- జిల్లాలో 1,64,606 మంది రైతులకు గాను 55,961 మందికే రుణమాఫీ
- మాజీ మంత్రి జోగు రామన్న

ఎదులాపురం, ఆగస్టు 16 : అన్నదాతలను నిలువునా మోసం చేసిన సీఎం రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలని, లేదంటే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని, ప్రజానీకాన్ని మోసం చేయడంలో ఆయన ఆస్కార్ అవార్డును సాధించగలరని మాజీ మంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న అన్నారు. ఆదిలాబాద్ పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పలువురు నేతలతో కలిసి ఆయన మాట్లాడారు. ఆదిలాబాద్ జిల్లాలో 1,64, 606 మంది పట్టాలున్నా రైతులుంటే మూడు విడుతల్లో కేవలం 55,961 మందికే మాత్రమే రుణమాఫీ చేసి గొప్పలు చెప్పుకుంటున్నారని అన్నారు. ఆగస్టు 15వ తేదీలోపు రైతులందరికీ రుణ మాఫీ చేస్తామని దేవుళ్లపై ఒట్లు వేసిన ముఖ్య మంత్రి ఇచ్చిన హామీని నెరవేర్చడంలో విఫ లమవడమే కాకుండా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుపై విమర్శలు చేయడం ఎంత మేరకు సమంజసమని ప్రశ్నించారు. చాలామందికి రుణమాఫీ కాలే దని, కొందరికి సగమే అయిందని వారంతా బ్యాంకులు, కార్యాలయాల చుట్టూ తిరుగుతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సాంకేతిక కారణాల పేరిట రుణమాఫీని ఎగ్గొట్టే ప్రయ త్నిస్తున్నారని ధ్వజమెత్తారు. రైతుబంధు, రైతు బీమా పథకాల ఊసెత్తడం లేదని మండి పడ్డారు. తమ ప్రభుత్వ హయాంలో కేవలం ఏడాది కాలంలోనే రైతుబంధు కింద రూ.15 వేల కోట్లు రైతు ఖాతాల్లో వేస్తే ప్రస్తుత ప్రభుత్వం గొప్పగా చెప్పుకుంటున్న రుణ మాఫీ కింద రూ.17,900 కోట్లు మాత్రమే అందించిందన్నారు. మాజీ మంత్రి హరీశ్ రావు ప్రశ్నించి, నిలదీస్తేనే రుణమాఫీ విష యంలో సీఎంలో కదలిక వచ్చిందని, ఆయన రాజీనామా చేస్తానని సవాల్ విసిరితేనే రుణ మాఫీ చేశారన్నారు. ఎన్నికల సమయంలో రూ.40 వేల కోట్లు మాఫీ చేస్తామని హామీ ఇచ్చి పార్లమెంట్ ఎన్నికల వేల రూ.9 వేల కోట్లు తగ్గించారని అన్నారు. బడ్జెట్‌లో రూ.26 వేల కో ట్లు కేటాయించి, చివరికి రూ.17,900 కోట్లే మాఫీ చేశారని మండిప డ్డారు. హరీశ్‌రావ్ 31 వేల కోట్ల రుణమాఫీ చేస్తేనే రాజీనామా చేస్తానని సవాల్ విసిరారని గుర్తు చేశారు. రుణమాఫీ విషయంలో సీఎం పూర్తిగా విఫలమయ్యారని, ఇప్పటికైనా రైతు లందరికీ రుణమాఫీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రోకండ రమేశ్, మాజీ ఎంపీ పీలో మార్శెట్టి గోవర్ధన్, గండ్రత్ రమేశ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మెట్టు ప్రహ్లాద్, బట్టు సతీశ్ పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

# రైతు రుణమాఫీ ఓ బూటకం

- ఆరు గ్యారెంటీలు అమలు చేయాల్సిందే
- బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

బోథ్, ఆగస్టు 16 : రైతు రుణమాఫీ ఓ బూట కమని, అన్నదాతలను రేవంత్ సర్కార్ మోసం చేసిందని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ధ్వజమెత్తారు. శుక్రవారం తన నివా సంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో నాయకులతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రూ.2 లక్షల లోపు రుణమాఫీ చేస్తానన్న హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోలేకపోయింద న్నారు. రాష్ట్రంలో 46 లక్షల మంది రైతులు రూ.31 వేల కోట్ల రుణాలు తీసుకుంటే కేవలం 20 లక్షల మందికే రుణమాఫీ చేస్తూ రేవంత్ సర్కార్ చేతులు దులుపుకున్నద న్నారు. వరంగల్‌లో కాంగ్రెస్ పార్టీ సమా వేశం ఏర్పాటు చేసి సోనియా, రాహుల్ గాంధీని పిలిచి రూ.2 లక్షల రుణమాఫీ చేస్తా నన్న సీఎం రేవంత్‌రెడ్డి హామీ బుట్టదాఖలు అయిందన్నారు. మహబూబ్‌బాద్ ఎంపీ బలరాం నాయక్ రూ.2 లక్షల రుణమాఫీ సరిగ్గా చేయడం లేదని ఒప్పు కోవడం ఆ పార్టీ పాలన తీరుకు అద్దం పడుతున్నదన్నారు. ఆరు గ్యారెంటీలను ఇప్పటివరకూ పూర్తి స్థాయిలో అమలు చేయకుండా సీఎం నిత్యం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రా వుపై ఆరోపణలు చేస్తూ కాలయాపన చేస్తు న్నారని మండిపడ్డారు. సీఎం స్థాయిలో ఉన్న వ్యక్తి మాట్లాడే భాష చూసి తెలంగాణ ప్రజలు అసహ్యించుకుంటున్నారన్నారు. తాము సైతం తిట్ల పురాణం మొదలుపెడితే కాంగ్రెస్ నాయకులు తట్టుకోలేరన్నారు. కేసీఆర్ ఉంటున్నది ఫాం హౌస్ కాదని ఫార్మర్ హౌస్ అన్నారు. సీఎం ప్రభుత్వ భవనమైన ప్రగతి భవన్‌లో ఉండకుండా వేరే చోట ఉండడాన్ని తాము కూడా వక్రీకరించవచ్చన్నారు. రూ.4 వేల పింఛన్, కల్యాణ లక్ష్మితో తులం బంగారం, మహిళలకు రూ.2500 ఆర్థిక సహాయం, విద్యార్థులకు నిరుద్యోగ భృతి వంటి హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే పార్టీ ఆధ్వర్యంలో ధర్నాలు, రాస్తారోకోలు చేస్తామని హెచ్చరిం చారు. ఈ సమావేశంలో నియోజకవర్గం పరి ధిలోని మండలాల తాజా మాజీ ఎంపీపీలు, పార్టీ కన్వీనర్లు, ప్రజాప్రతినిధులు, నాయ కులు పాల్గొన్నారు.

## ఒక్క రూపాయి మాఫీ కాలేదు..




లక్ష్మణచాంద, ఆగస్టు 16 : నా పేరు బుర్రి దేవన్న నాపేరు మీద నాలుగు న్నర ఎకరాల భూమి ఉంది. మా భార్య పేరు మీద మూడెకరాలు ఉన్న ది. నా పేరు మీద బొప్పారం యూని యన్ బ్యాంకులు రూ. 1,60,000 పంట రుణం తీసుకున్న. నా భార్య పేరుమీద వడ్యాల్ గ్రామీణ బ్యాంకులో రూ. 80,000, లక్ష్మణచాంద సహకార బ్యాంకులో రూ. 1,40,000 పంట రుణం తీసుకున్నాం. కుటుంబానికి రూ. 2 లక్షలు మాఫీ చేస్తామని ప్రభుత్వం చెప్పింది. కాని ఈ రోజు తెలుసుకుంటే ఒక్క రూపాయి కూడా మాఫీ కాలేదంటున్నారు. ఇలా రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేయ డం సరి కాదు. వెంటనే ప్రభుత్వం మాకు రుణమాఫీ చేయాలి



# రుణం తీరలే..!

## రూ. రెండు లక్షలు మాఫీ చేయకుండానే సీఎం రేవంత్ గొప్పలు

- అసలు మూడో విడుత లిస్టే రాలేదంటూ ఏఈవోల మెస్సేజ్‌లు
- రైతుల ఖాతాల్లో పడని డబ్బులు
- రుణం ఉన్నోళ్లు ఎందరు.. మాఫీ అయినోళ్లు ఎందరు అన్నదానిపై స్పష్టత కరువు
- అయోమయంలో అన్నదాతలు
- కాంగ్రెస్ సర్కారు తీరుపై ఆగ్రహం



మంచిర్యాల, ఆగస్టు 16(నమస్తే తెలంగాణ ప్రతినిధి) : ఎన్నికలకు ముందు రూ.రెండు లక్షల లోపు రుణాలు మాఫీ చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ, అధికారం లోకి వచ్చాక మాట మార్చింది. ముందేమో డిసెంబర్ 9న రుణమాఫీ అని చెప్పి తేదీలు మార్చుకుంటూ వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి చివరకు ఏ జిల్లాకు వెళ్తే ఆ జిల్లాలో దేవుడిపై ఒట్లు పెడుతూ వచ్చారు. బాసర సరస్వతీ మందిరం మీద ఒట్టు వేసి మరీ ఆగస్టు 15వ తేదీలోగా రూ.రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. అమ్మవారి గుడిపై ఒట్టేసి ఇచ్చిన హామీ నెరవేరకముందే రుణమాఫీ పూర్తి చేశామంటూ సీఎం రేవంత్‌రెడ్డి గొప్పలు చెప్పుకోవడంపై ఉమ్మడి ఆది లాబాద్ జిల్లా ప్రజలు మండిపడుతున్నారు. బాసర అమ్మ వారి గుడిపై ఒట్టేసి రుణమాఫీ చేయకుండానే చేశామంటూ అబద్ధాలు చెప్పడం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మూడో విడుతలో రూ. రెండు లక్షలు మాఫీ అని ప్రకటిం చినప్పుడు 15వ తేదీలోపే ఆ డబ్బులు ఖాతాల్లో జమకా వాలి. కానీ ఆ రోజున ప్రారంభించి కొందరి రైతులకు చెక్కులు ఇస్తే నెరవేరినట్లు ఎలాగవుతుందని పలువురు ప్రశ్నిస్తున్నారు. పోనీ మూడో విడుత జాబితా ఏమైనా బయటకి వచ్చిందా అంటే అదీ లేదు. రైతుల బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు పడనేలేదు. వ్యవసాయ శాఖ ఏఈవోలే ఈ విషయాన్ని రైతులు ఉండే వాట్సాప్ గ్రూపుల్లో మెస్సే జ్‌ల రూపంలో పంపిస్తున్నారు. ఇవేవీ లేకుండా కేవలం రాజకీయ కక్ష సాధింపు కోసం ప్రకటన చేసిన తీరు రాష్ట్ర సర్కారును అభాసుపాలు చేస్తున్నది. చివరకు ఆగస్టు 15వ తేదీలోపు రుణమాఫీ చేయలేరు అన్న మాజీ మంత్రి హరీ శ్‌రావు మాటలే నిజమయ్యాయి. దేవుళ్లపై ఒట్టేసి మరీ ఇచ్చిన హామీని నెరవేర్చకపోగా, మాఫీ చేసి రైతుల రుణం తీర్చుకున్నట్లు సీఎం రేవంత్ ప్రకటించడంపై జనాలు మండిపడుతున్నారు.

### చెప్పిందొకటి.. చేసిందొకటి..

రూ. రెండు లక్షల రుణమాఫీ కోసం రూ.40 వేల కోట్లు అవుతుందని రేవంత్‌రెడ్డి ఎన్నికల ప్రచారానికి ముందు ప్రకటించారు. ఎన్నికలయ్యాక రూ.31వేల కోట్లతో రుణ మాఫీ చేయాలని కేబినెట్ తీర్మానించింది. మొన్నటికి మొన్న బడ్జెట్‌లో రూ.26వేల కోట్లు పెట్టి తీరా ఇప్పుడు రూ.17,934 కోట్లతో అయిపోయింది అంటున్నది. ప్రభుత్వ ఉద్యోగికి, పింఛన్ తీసుకునేవాళ్లకి, ఐటీ రిటర్న్స్ కట్టేవాళ్లకు, రేషన్‌కార్డ్ లేని వారికి ఇలా అనేక రకాల కొర్రీలు పెట్టి 100 మందిలో 40 మందికే మాఫీ చేసి 60 మందికి ఎగ్గొట్టింది. ఈ లెక్కన ఎన్నికల్లో ఒట్లేసి గెలిపిం చిన రైతులను కాంగ్రెస్ సర్కారు మోసం చేసింది. ఉమ్మడి జిల్లాలో 2.27 లక్షల మందికి రుణమాఫీ చేసినట్లు చెబు తున్న అధికారులు రూ.రెండు లక్షల లోపు రుణం తీసు కున్న రైతుల వివరాలు మాత్రం లేవని చెప్పడం వెనుక ఆంతర్యమేమిటని ప్రశ్నిస్తున్నారు. మరి అర్హుల జాబితా ఎలా రూపొందించారంటే పైనుంచి వచ్చిన లిస్టులో ఉన్న వారికి మాత్రమే మాఫీ అయినట్లు చెబుతున్నారు. ఉమ్మడి జిల్లాలో రూ.రెండు లక్షల లోపు రుణాలు మాఫీ కానీ వారి సంఖ్య సైతం లక్షల్లోనే ఉంటుందని, అందుకే వివరాలు బయటికి ఇవ్వొద్దని ప్రభుత్వం నుంచి ఇన్‌స్ట్రక్షన్ ఉందంటూ కొందరు అధికారులే చెప్పడం గమనార్హం. ఈ లెక్కన రుణమాఫీ కాని రైతులు ఎంత మంది ఉన్నారన్నది బయటకి వచ్చే అవకాశాలు కనిపించడం లేదు. కొందరు అర్హులకు రుణమాఫీ కాలేదని.. అలా కానీ వారు కలెక్టరే ట్‌కు వెళ్లి దరఖాస్తు చేసుకోవాలంటున్నారు. అంటే రేపటి నుంచి రైతులు సాగుపనులన్నీ వదులుకొని అధికారుల చుట్టూ తిరగాలా అంటూ అన్నదాతలు మండిపడుతు న్నారు.

### కేసీఆర్ సర్కారులోనే బాగుండే..

సీఎం కేసీఆర్ సర్కారు 35 లక్షల మంది రైతులకు రూ.లక్ష వరకు రూ.17వేల కోట్లు రుణమాఫీ చేసింది. ఇప్పుడు 22 లక్షల మంది రైతులకు రూ.రెండు లక్షల వరకు చేసినా రూ.17వేల కోట్లు అయ్యిందంటున్నారు. ఈ లెక్కన సగా నికి సగం మందికి రుణమాఫీ కాకుండా ఎగొట్టినట్లు స్పష్టం అవుతున్నది. రుణమాఫీ కానీ రైతుల్లో ఇప్పటికే కాంగ్రెస్ సర్కారుపై నైరాశ్యం నెలకొన్నది. రుణమాఫీ కాలే దని బయటికి వచ్చి చెప్పుకోలేని దుస్థితిలో అన్నదాతలు ఉన్నారు. రుణమాఫీ కాలేదని చెబితే కాంగ్రెస్ నాయకులు ఇబ్బందులు పెడుతారని, తమను వదిలే యండి అంటూ రైతులు అంటున్నారు. కానీ కడుపు మండిన అన్నదాతలు తిరగబడే రోజులు దగ్గర్లోనే ఉన్నా యని రైతుసంఘాల నాయకులు హెచ్చరిస్తున్నారు. ఇప్ప టికైనా చేసిన తప్పుడు వాగ్దానాన్ని, రూ.రెండు లక్షల రుణం మాఫీ చేసినట్లు చేసిన ప్రకటనలను ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలంటు న్నారు. ఈ మొత్తం వ్యవహా రంపై రుణమాఫీ కాని రైతుల అభిప్రాయాలు ఇలా..

## రుణమాఫీ ఎందరికో!?

- బ్యాంకులకు చేరని అర్హుల జాబితా
- ఆందోళనలో అన్నదాతలు

ఆదిలాబాద్, ఆగస్టు 16 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న రూ.2 లక్షల రుణమాఫీ రై తులను ఆందోళనకు గురిచేస్తున్నది. ప్రభుత్వం ఇప్ప టికే రెండు విడుతల్లో రుణమాఫీ ప్రకటించగా, మూడో విడుతలో జిల్లాలో 19,493 ఖాతాలున్నా 17,294 రై తు కుటుంబాలకు రూ.286.26 కోట్లను విడుదల చే స్తున్నట్లు ప్రకటించింది. అర్హులైన రైతుల వివరాలను బ్యాంకులు, అధికారుల వద్ద లేకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. లబ్ధిదారుల జాబితా తమ వద్దకు ఇంకా రాలేదని బ్యాంకుల వద్దకు వచ్చిన రైతుల కు అధికారులు చెబుతున్నారు. దీంతో రైతులు చేసేదేమీ లేక వెనుదిరుగుతున్నారు. జిల్లా వ్యాప్తంగా 1.19 లక్షల మంది బ్యాంకు రుణాలు తీసుకోగా ప్రభుత్వం విధిం చిన నిబంధనలతో పాటు ఇతర కారణాలతో 55,880 మందికే రూ.2 లక్షల లోపు రుణమాఫీ జరిగింది.

### రెండు విడుతల్లో జమకాని డబ్బులు

రూ. 2 లక్షల వరకు బాకీ ఉన్న రైతులకు మూడు విడు తల్లో రుణమాఫీ చేస్తామని చెప్పిన ఆగస్టు 15 న చివరి విడుత పూర్తి చేసింది. మొదటి విడుతలో రూ.1 లక్ష, రెండో విడుతలో రూ.1.50 లక్షలు, మూడో విడుతలో రూ.2 లక్షల వరకు మాఫీ చేసింది. రెండు విడతల్లో 36,387 మంది రైతులకు రూ.322.29 కోట్లును రద్దు చేసినట్లు ప్రకటించింది. మూడో విడుతలో 19,493 మంది రైతులకు రూ.286.26 కోట్లను విడుదల చేసి నట్లు సూచించింది. రుణమాఫీ కాలేదని వ్యవసాయ శాఖ అధికారులకు 600 వరకు ఫిర్యాదులు అందాయి. వ్యవసాయ అధికారులు రైతుల వివరాలు ఆన్‌లైన్‌లో పరిశీలిస్తే నో రేషన్‌కార్డు, డాటా నాట్ ఫౌండ్, ఆధార్ నాట్ మ్యాచ్, టూబీ ప్రాసెస్ లాంటి కారణాలు వస్తు న్నాయి. దీంతో రైతులు ఎవరికీ చెప్పుకోవాలో తెలి యడం లేదు. మూడో విడుతలో ఇలాంటి సమస్యలు వచ్చే అవకాశాలున్నాయి.

### మా పంట రుణం మాఫీ కాలేదు ..



లక్ష్మణచాంద, ఆగస్టు 16 : నా పేరు నైనం గణేశ్, మాది పీచర గ్రామం. నా పేరు మీద రెండు ఎక రాలు, నా భార్య నైనం ముత్తవ్వ పేరు మీద ఎకరం భూమి ఉన్నది. నాకు బొప్పారంలోని యూనియన్ బ్యాంకులో రూ. 1,24,853, పంట రుణం ఉన్నది. నా భార్య నైనం ముత్తవ్వకు లక్ష్మణచాంద సహకార బ్యాంకులో రూ. 49,888 పంట రుణం ఉన్నది. మా ఇద్దరి రుణం మూడవ విడుతలో మాఫీ అవుతుందని అనుకున్నాం. కాని ఒక్క రూపాయి కూడా మాఫీ కాలేదు. ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే మా అప్పులను మాఫీ చేసి ఆదుకోవాలి.

-నైనం గణేశ్, పీచర, లక్ష్మణచాంద మండలం

### లిస్ట్‌లో నా పేరు లేదంటున్నారు..



కడెం, ఆగస్టు 16: నా పేరు సమ్మెట రాజన్న, మాది కడెం మండలంలోని పెద్దూర్ గ్రామం. కడెం ఎస్‌బీఐలో రూ. 2 లక్షల పంట రుణం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం రూ. 2 లక్షల వరకు రుణ మున్న వారికి ఆగస్టు 15 వరకు మాఫీ చేస్తామంటే సంబురపడ్డాం. ఈ రోజు బ్యాంక్‌కు వెళ్లి అడిగితే లిస్ట్ పేరు లేదన్నారు. వ్యవసాయశాఖ అధికారు లను అడిగితే మాకు ప్రభుత్వం నుంచి ఎలాంటి లిస్ట్ రాలేదంటు న్నారు. ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి మాకు రుణ మాఫీ చేయాలి.

-సమ్మెట రాజన్న, రైతు, పెద్దూర్

### గ్రామస్థాయిలోనే ఫిర్యాదులను తీసుకోవాలి



రేషన్ కార్డ్ ప్రతిపాదికన కుటుంబా లను గుర్తించడం అనేది సరైన పద్ధతి కాదు. ఆగస్టు 15 వ తేదీ లోగా రూ.2 లక్షలు రైతు రుణ మాఫీ చేస్తామని చెప్పిన ప్రభుత్వం అర్హులైన రైతులకు రుణమాఫీ చేయక ఇబ్బందులకు గురి చేస్తు న్నది. రుణమాఫీ లిస్టులో పేరు రాని రైతుల ఫిర్యాదులను గ్రామస్థాయిలోనే సేకరించాలి. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ చేయకుంటే మండల రైతులతో కలిసి ఉద్యమిస్తాం.

- చిలక దేవిదాస్, గోట్కూరి, తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి

# వ్యాధుల నివారణకు చర్యలు తీసుకోవాలి

- ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా
- పారిశుధ్య పనుల్లో నిర్లక్ష్యంపై నార్నూర్ పంచాయతీ కార్యదర్శి సస్పెండ్, ఎంపీవోకు షోకాజ్ నోటీసులు



నార్నూర్ ప్రభుత్వ దవాఖానలో వైద్యం అందిస్తున్న తీరును గర్భిణిని అడిగి తెలుసుకుంటున్న ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా

నార్నూర్, ఆగస్టు16 : సీజనల్ వ్యాధుల నివా రణపై పకడ్బందీ చర్యలు తీసుకోవాలని వైద్య, పంచాయతీ శాఖల అధికారులను ఆదిలా బాద్ కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు. శుక్ర వారం నార్నూర్‌లోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. రోగులు, గర్భిణు లతో మాట్లాడి వైద్యం అందిస్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు. నార్నూర్, భీంపూర్, తాడిహత్నూర్ గ్రామాల నుంచి జ్వర బాధి తులు పెద్ద సంఖ్యలో వస్తుండడంపై సంబం ధిత శాఖ అధికారులను నిలదీశారు. సీజనల్ వ్యాధుల నివారణకు వైద్యాధికారులు, ఎంపీ డీవో, ఎంపీవో, ఏపీఎం కారోబార్‌లు కలిసి ఇంటింటా జ్వర బాధితులను గుర్తించాలని, పారిశుధ్య పనులు ముమ్మరంగా నిర్వహించా లని ఆదేశించారు. ఎల్లప్పుడూ ఇద్దరు వైద్యు లను అందుబాటులో ఉంచాలని జిల్లా వైద్యా ధికారి రాథోడ్ నరేందర్‌ను ఆదేశించారు. దవాఖాన ఆవరణలో పిచ్చిమొక్కలు తొలగిం చకపోవడంపై పంచాయతీ కార్యదర్శి రాథోడ్ దినేశ్‌ను సస్పెండ్ చేయాలని, ఎంపీవో స్వప్న శీలకు షోకాజ్ నోటీస్ ఇవ్వాలని ఎంపీడీవో జవహర్‌లాల్‌ను ఆదేశించారు. అనంతరం వైద్యులు పలు సమస్యలపై విన్నవించగా పరి ష్కరిస్తామని తెలిపారు. అనంతరం టీఎస్ ఎంఆర్ఈఎస్ పాఠశాలను సందర్శించి, మధ్యాహ్న భోజన నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమాల్లో ఆయన వెంట దవాఖాన సూపరింటెండెంట్ ఉపేం దర్, తహసీల్దార్ జాడి రాజలింగం, పాఠశాల ప్రిన్సిపాల్ ఆంజనేయులు, ఏపీవో సురేశ్ తది తరులున్నారు.

### పెండింగ్‌లో పనులను త్వరగా పూర్తి చేయాలి

ఎదులాపురం, ఆగస్టు 16 :అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్మిస్తున్న టాయిలెట్స్, డ్రింకింగ్ వాటర్ నిర్మాణ పనుల తీరుపై కలెక్టర్ రాజర్షి షా శుక్రవారం కలెక్టరేట్‌లో మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది అంగన్‌వాడీ టీచర్, డీడబ్ల్యూవో, ఏసీడీపీవో, సీడీపీవో, సూపర్‌వైజర్, ఈఈపీఆర్, ట్రైబల్ పీఆర్, ఏఈవోలు, ట్రెయినీ కలెక్టర్ అభిగ్యాన్ మాలవియ, డబ్ల్యూవో సబితతో సమావేశం నిర్వహిం చారు. ఆదిలాబాద్ అర్బన్, బోథ్, జైనథ్, నార్నూర్, ఉట్నూర్ సీడీపీవోల ఆధ్వర్యంలో పీవీటీజీలో 40 మంజూరు కాగా, పూర్తయిన అంగన్‌వాడీ భవనాలు 26, పూర్తి కానివి 14 ఉన్నాయని తెలిపారు. అన్ని చోట్ల మౌలిక వస తులు కల్పించాలని, నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.

# విధులు బహిష్కరించి.. నిరసన ర్యాలీ తీసి..




ర్యాలీ తీస్తున్న రిమ్స్ జూనియర్ వైద్యులు

ఎదులాపురం, ఆగస్టు 16 : కోల్‌కతాలో వైద్యురాలి హత్యాచార ఘటనను నిరసిస్తూ శుక్రవారం ఆదిలాబాద్‌లో రిమ్స్ జూనియర్ వైద్యులు ఓపీ సేవలను బహిష్కరించారు. మెడికల్ కళాశాల నుంచి భారీ ఎత్తున బైక్ ర్యాలీ తీసి నినాదాలు చేశారు. కలెక్టరేట్ చౌక్‌లో మానవహారంగా ఏర్పడి నినాదాలు చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా వైద్యులకు రక్షణ కల్పించాలని, నేరస్తులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. వీరికి రిమ్స్ వైద్యులు సత్యనారాయణ, శిరీష్ మద్దతు తెలిపారు. ఈ నిరసనలో జూడాల అసోసియేషన్ అధ్యక్షుడు సందీప్‌చారి, జూడాలు కరుణ్య, అన్వేష్, మౌనిక, సూరజ్, రాజు పాల్గొన్నారు.


# ప్రైవేట్ బ్యాంకులో అధికారుల విచారణ

- వసూలు చేసిన డబ్బులు తిరిగి అందజేత
- 'నమస్తే' కథనానికి స్పందన



బ్యాంకులో విచారణ చేపడుతున్న అధికారులు

ఎదులాపురం, ఆగస్టు 16 : ప్రభుత్వ పథకాల కోసం తమ బ్యాంకు ఖాతాలే అవసరమని నమ్మబలికి, ఆదిలాబాద్ పట్ట ణంలోని బస్టాండ్ సమీపంలోని ఓ బ్యాంకు సిబ్బంది రాంన గర్‌కు చెందిన కొందరి వద్ద డబ్బులు వసూలు చేసిన ఉదం తాన్ని 'నమస్తే తెలంగాణ' వెలుగులోకి తీసుకువచ్చింది. ఈ కథనంపై స్పందించిన లీడ్ బ్యాంక్ మేనేజర్ ఉత్పల్ కుమార్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కిరణ్‌కుమార్ బ్యాంకుకు వెళ్లి మేనేజర్, సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది డబ్బులు తీసుకున్నట్లు అంగీకరించడంతోషోకాజ్ నోటీస్ జారీ చేశారు. డబ్బులను తిరిగి ఇవ్వడానికి బ్యాంకు మేనేజర్ అంగీకరించారని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కిరణ్‌కుమార్ తెలిపారు. మహాలక్ష్మి పథకంలో దరఖాస్తులో సూచించిన బ్యాంకు ఖాతాలు సరిపోతాయని, ఎలాంటి కొత్త ఖాతాలు అవసరం లేదని ప్రజలకు అధికారులు సూచిస్తు న్నారు. బ్యాంకు సిబ్బంది వచ్చి తమ డబ్బులు తమకు తిరిగి ఇస్తున్నారని రాంనగర్ కాలనీ వాసులు తెలిపారు.



పూజలో పాల్గొన్న కలెక్టర్ సతీమణి నితిక పంత్

# వైభవంగా వరలక్ష్మీ వ్రతం

ఎదులాపురం, ఆగస్టు 16 : సనాతన హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ప్రతి ఏటా నిర్వహిస్తున్న మాదిరిగానే ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని శ్రీరామచంద్ర గోపాలకృష్ణ మఠంలో శుక్ర వారం సామూహిక వరలక్ష్మీ వ్రతాన్ని వైభవంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా వచ్చిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా సతీమణి, యాప ల్‌గూడ పోలీస్ బెటాలియన్ కమాండెంట్ నితిక పంత్, జడ్పీ మా జీ చైర్‌పర్సన్ సుహాసిని రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వేద పండితులు మేఘరాజ్ శర్మ వరలక్ష్మీ వ్రతం విశిష్టతను వివరిస్తూ మహిళలతో ప్రత్యేక పూజలు చేయించారు.